జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
బుధవారం,18, సెప్టెంబర్ 2024 5 పేజీలు

## సార్వజనిక్ గణేష్ మండలి వద్ద
# ఎమ్మెల్యేలు, కలెక్టర్, సీపీ పూజలు



5లో..

# ఘనంగా తెలంగాణ
# ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో: సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఛైర్మన్ అనిల్, పుర ప్రముఖులకు, అధికార అనధికారులకు కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ అనిల్ ఈరవత్రి

5లో..

## కమాండ్ కంట్రోల్ ద్వారా
# నిమజ్జన శోభాయాత్రను పర్యవేక్షించిన కలెక్టర్, సీపీ

ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :
వినాయక నిమజ్జన శోభాయాత్రను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షణ చేశారు. శోభాయాత్ర కొనసాగుతున్న తీరును, ఆయా ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులను వీక్షించారు. నిమజ్జనోత్సవం నేపథ్యంలో పోలీసులు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న తీరును నిశితంగా పర్యవేక్షణ జరిపారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, అవసరమైన చోట స్థానిక పోలీసులను కమాండ్ కంట్రోల్ స్టేషన్ నుండి అప్రమత్తం చేస్తూ ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.



4లో..

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు





**బోధన్ ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ లలో అమలులో ఉన్న గృహజ్యోతి, మరియు మహాలక్ష్మి పథకాలకు సంబంధించి ఎవరైనా లబ్ది పొందనట్లయితే వారు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావేద్, నితిన్, కుర్మే సాయిలు, గంగారాం, మధు, సాయిలు, ప్రవీణ్ గౌడ్, అర్జున్ అబ్బు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ





**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 17 :** ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని బోధన్ పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాఆవిష్కరించారు.సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపించారు.సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటిస్తూ సోమవారం ప్రభుత్వం విజిట్ జారీ చేసింది. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లోనీ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విటల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.బోధన్ మండల ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బోధన్ లో ప్రజాపాలన దినోత్సవం జరిపినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయం ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మహేంద్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ







**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 17 :**
బోధన్ పట్టణంలోని బురుడుగల్లీలోని శ్రీ మహేంద్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో మంగళవారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. గణేష్ నవరాత్రులలో చివరి రోజు సందర్భంగా మంగళవారం మండప నిర్వాహకులు గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో మండలి నిర్వాహకులు గంగాధర్,నగేష్,రమేష్, ప్రకాష్, గంగాధర్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో భారీగా పలికిన గణేష్ లడ్డు

**హమాల్ వాడి గాంధీ గణేష్ లడ్డు రూ. 1,53,000/-**

**వేలంలో లడ్డుని కైవసం చేసుకున్న ఎన్ఆర్ఐ కొక్కొండ నరేందర్ రెడ్డి.**





**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజాంబాద్ నగరంలో ని హమాల్ వాడి చౌరస్తాలోని గాంధీ గణేష్ మండలి లడ్డు రూ. 1,53,000/- పలికింది. లడ్డూ వేలం పాటలో పాల్గొని ఎన్ఆర్ఐ కొక్కొండ నరేందర్ రెడ్డి రూ. 1,53,000/- అక్షరాల లక్ష యాభై మూడు వేల రూపాయలకు దక్కించుకున్నారు జిల్లాలోనే మొదటిసారిగా లడ్డు ధర ఎంత భారీగా పలకడం మొదటిసారి గా ఎంతో చరిత్ర కలగిన హమాల్ వాడి గాంధీ గణేష్ మండలి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అతిపెద్ద గణేశుని ఇక్కడే నెలకొల్పారు . ప్రస్తుతం నెలకొల్పుతున్న భారీ గణేష్ ని విగ్రహాలకు హమాల్ వాడి గాంధీ గణేష్ ఆదర్శంగా నిలిచింది.







# విద్య ప్రమాణాలలో నిజామాబాద్ నారాయణ పాఠశాల బేష్

**నారాయణ పాఠశాల ఏజీఎం శివాజీ పాటిల్**

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** నిజామాబాద్ విద్యార్థులకు విద్యాబోధనలో, విద్యా ప్రమాణాలలో 2023-24 విద్యా సంవత్సరంలో నిజామాబాద్ నారాయణ పాఠశాల ముందంజలో నిలిచి ప్రతిభ కనబరిచిందని నారాయణ పాఠశాల ఏజీఎం శివాజీ పాటిల్ మంగళవారం తెలియజేశారు. హైదరాబాద్లోని నారాయణ గ్రూప్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అక్షర కన్వెన్షన్ మాదాపూర్ లో నిర్వహించిన కార్యక్రమానికి నిజామాబాద్ నుండి నారాయణ పాఠశాల అధ్యాపక బృందం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ పాఠశాలల డైరెక్టర్ రమాదేవి, జీఎం గోపాల్ రెడ్డి, హాజరై నిజామాబాద్ నారాయణ బ్రాంచ్ ఏజీఎం శివాజీ పాటిల్, జోనల్ కోఆర్డినేటర్ కల్పన, ప్రిన్సిపల్ జోష్ణ, విపి అనిలా, ఏవో సురేష్ ను ప్రశంసించి ఘనంగా సత్కరించి నగదు పురస్కారం బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా నారాయణ పాఠశాల నిజామాబాద్ ఏజీఎం శివాజీ పాటిల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నారాయణ పాఠశాల నిజామాబాద్ ముందంజలో ఉండే విధంగా కృషిచేసిన తమ నారాయణ నిజామాబాద్ బ్రాంచ్ అధ్యాపక బృందానికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు విద్యతోపాటు ఏ లక్ష్యాన్ని ఎంచుకుంటారో ఆ లక్ష్యం వైపుగా తల్లిదండ్రులు కృషి చేయాలని అప్పుడే విద్యార్థులు అనుకున్న విద్యతోపాటు లక్ష్యాన్ని చేరుకునే స్థాయికి ఎదుగుతారని తెలియజేశారు. ఈ స్థాయి లో నిజామాబాద్ నారాయణ పాఠశాల ముందంజలో నిలిపిన అధ్యాపక బృందం కు, సహకరించిన తల్లిదండ్రులకు,విద్యార్థిని, విద్యార్థులకు, అభినందనలు.

# పోయి రారా చిన్నీ తండ్రి పోయి రారా రత్నమా..!

**కన్నుల పండుగగా ఏకదంతుడీ శోభాయాత్ర.**

**బోధన్ ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):** రెంజల్ మండలంలోని పలు గ్రామాల్లో గణేషుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం పోలీసుల సహకారంతో ప్రశాంతంగా సాగింది. గణేషుడి నవరాత్రులు ప్రారంభమైనప్పటి నుండి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూసుకున్నారు. గణేష్ ఉత్సవాలు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జర్పుకుంటారు. ఈ నవరాత్రులను భక్తులు మిక్కిలి సంతోషంతో ఇష్ట దైవాన్ని ప్రార్థిస్తు గణేశునికి ప్రతీ రోజు నైవేద్యాన్ని సమర్పిస్తు భజన కార్యక్రమంతో పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాథుడు నిమజ్జనానికి బయలుదేరాడు. ఏకదంతుడి శోభాయాత్ర ను భక్తులు ఆనందంగా వినాయకుణ్ణి పోయి రారా చిన్ని తండ్రి పోయి రారా రత్నమా అంటు వినాయకుణ్ణి ప్రశాంతంగా సాగనంపుతు శోభాయాత్ర ను ఘనంగా జరుపుకున్నారు...



# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించుకోవాలి







**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**

**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 17 :**

బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో 11 రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథునికి మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు వినాయకుని రథం పైన కూర్చోబెట్టగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి గుమ్మడికాయతో పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా 11 రోజులు పూజలు నిర్వహించిన వినాయకుడి చేతిలోని లడ్డు ను వేలంపాట నిర్వహించగా ఎరాజ్ పల్లి వాస్తవ్యులు సాయి రెడ్డి 1 లక్షా 40 వేల రూపాయలకు లడ్డూను దక్కించుకున్నారు. శోభాయాత్రను ప్రారంభించిన అనంతరం మాజీ మంత్రి,ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పట్టణ ప్రజలు నిమజ్జన శోభాయాత్రలో స్వచ్ఛందంగా పాల్గొనాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని కోరారు. యువకులు మద్యం మత్తులో వినాయక ప్రతిమల ఎదుట మద్యం సేవించి నృత్యాలు చేస్తూ ఎవరికీ ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,లేనిచో పోలీసులు చట్ట పరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.ప్రజలు నిమజ్జన శోభాయాత్రలో స్వచ్ఛందంగా పాల్గొని సహకరించాలని కోరారు. శోభయాత్ర శివాలయం నుండి ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కుమ్మరగల్లి, పాన్ గల్లి,పోస్ట్ ఆఫీస్, బ్రహ్మణ గల్లి,పాత బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా పట్టణ శివారు ప్రాంతమైన పసుపువాగు వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయక ప్రతిమలను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,లా అండ్ ఆర్డర్ డిసిపి కోటేశ్వర్ రావ్,బోధన్ ఏసీపి శ్రీనివాస్,తహశీల్దార్ విఠల్,మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ,పట్టణ సీఐ వెంకట్ నారాయణ, సర్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ హరి కాంత్ చారి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్, పిసిసి డెలిగేట్ గంగా శంకర్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బాషా మొయినుద్దీన్ మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కౌన్సిలర్ శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంకు సంధ్య దామోదర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాములు, బీర్పూర్ బుజ్జి, గుంత గంగాధర్ లోకేష్ గౌడ్ కోట అబ్బాయ్య,ఆది నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# సార్వజనిక్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కు సన్మానం

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 17 :**

బోధన్ పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని వినాయక నిమజ్జన శోభాయాత్రను నిర్వహించే ప్రధాన రహదారులను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు.మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల గణేష్ నిమజ్జన భావితోపాటు పట్టణ శివారు ప్రాంతమైన పసుపు వాగు ప్రాంతాన్ని పరిశీలించారు.అనంతరం శివాలయంకు వెళ్లి దేవుణ్ణి దర్శించుకున్నారు. సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు సబ్ కలెక్టర్ ను శాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్,బోధన్ తహసిల్దార్ విట్టల్,మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ,విద్యుత్ శాఖ ఏడిఈ బెనర్జీ,ఏ ఈ కళ్యాణ్,మున్సిపల్ శాఖ ఏ ఈ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కౌన్సిలర్ శరత్ రెడ్డి,పిట్ల సత్యం,రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా పతాక ఆవిష్కరణ

**ప్రజా జ్యోతి : జగిత్యాల , సెప్టెంబర్ 17** మన గీతా విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ జగిత్యాలలో ఘనంగా జాతీయ పతాకావిష్కరణ గావించడం జరిగినది... ఇందులో పాఠశాల ప్రబంధ కార్యమే కార్యదర్శి శ్రీ తాళ్లపల్లి లక్ష్మణ రావు గారు జండా ఆవిష్కరణ చేశారు అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ప్రజలు నైజాం ప్రభుత్వ అరాచకపు పాలన వలన అనేక ఇబ్బందులకు గురి అయ్యారని,,, బానిసలుగా చేసి దోపిడీకి గురి చేశారని,, వేలాది మందిని ఉరితీసి చిత్రహింసల పాలు చేశారని,,, చిన్న, పెద్ద, ఆడ,మగ తేడా లేకుండా అనేక దారుణాలకు పాల్పడ్డారని తెలియజేస్తూ,,, ఉక్కుమనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో భారత సైన్యం రంగంలోకి దింపి నిజాం ప్రభుత్వం నుండి తెలంగాణకి విముక్తి కలిగించారని,,, అప్పుడే మనకు 1948 సెప్టెంబర్ 17వ తేదీన స్వాతంత్ర్యం లభించిందని పలు ఉదాహరణలతో వివరించారు.... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు మోగులోజు శివకుమార్, ఆచార్య బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...



# బోధన్ పట్టణంలో ఘనంగా ప్రధాని మోడీ గారి జన్మదిన వేడుకలు





**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 17 :**

భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పార్టీ నాయకులు రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు మాట్లాడుతూ భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని,భారత్ ను విశ్వగురువు స్థానంలో నిలిపేందుకు భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపై ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాసిని వినోద్, మాజీ కౌన్సిలర్ లు రామరాజు,ధర్మపురి , బోధన్ పట్టణ ప్రధాన కార్యదర్శులు అరవింద్, వాసు,సందీప్,సీనియర్ నాయకులు పవన్,గుంత గంగాధర్,వేణు, పట్టణ కార్యదర్శులు ప్రశాంత్, వెండి గంగాధర్,బీజేవైఎం బోధన్ పట్టణ అధ్యక్షుడు గౌతమ్ గౌడ్,దళిత మోర్చ పట్టణ అధ్యక్షుడు కృష్ణ, ఎస్టీ మోర్చ పట్టణ అధ్యక్షుడు నిమ్మ శ్రీనివాస్, నాయకులు బొడ్డు సురేష్, సాయికుమార్, అనిల్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**బోధన్ ప్రతినిధి సెప్టెంబర్ 17(ప్రజాజ్యోతి):**

రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి మెహబూబ్ అలీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ లలో అమలులో ఉన్న గృహజ్యోతి, మరియు మహాలక్ష్మి పథకాలకు సంబంధించి ఎవరైనా లబ్ధి పొందనట్లయితే వారు గ్రామ పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జావేద్, నితిన్, కుర్మే సాయిలు, గంగారాం, మధు, సాయిలు, ప్రవీణ్ గౌడ్, అర్జున్ అబ్బు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కమాండ్ కంట్రోల్ ద్వారా నిమజ్జన శోభాయాత్రను పర్యవేక్షించిన కలెక్టర్, సీపీ





**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**
వినాయక నిమజ్జన శోభాయాత్రను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి పర్యవేక్షణ చేశారు. శోభాయాత్ర కొనసాగుతున్న తీరును, ఆయా ప్రాంతాలలో నెలకొన్న పరిస్థితులను వీక్షించారు. నిమజ్జనోత్సవం నేపథ్యంలో పోలీసులు, ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న తీరును నిశితంగా పర్యవేక్షణ జరిపారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా, అవసరమైన చోట స్థానిక పోలీసులను కమాండ్ కంట్రోల్ స్టేషన్ నుండి అప్రమత్తం చేస్తూ ఇబ్బందులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రశాంత వాతావరణంలో అట్టహాసంగా నిమజ్జన శోభాయాత్ర కొనసాగడం పట్ల కలెక్టర్, సీ.పీ జిల్లా ప్రజలకు, గణేష్ మండలి ప్రతినిధులకు ధన్యవాదాలు ప్రకటించారు. నిజామాబాద్ నగరంతో పాటు ఆర్మూర్, బోధన్ పట్టణాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో నిమజ్జనోత్సవ వేడుకలు జరుగుతున్న తీరును ఆద్యంతం పర్యవేక్షణ జరిపారు. శోభాయాత్ర సాఫీగా కొనసాగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామని ఈ సందర్భంగా కలెక్టర్, సీ.పీ వెల్లడించారు. భారీ విగ్రహాలు నిమజ్జనం చేసే గోదావరి పరీవాహక ప్రాంతాలైన బాసర బ్రిడ్జి, ఉమ్మెడ వద్ద అధునాతన సాంకేతికతతో కూడిన క్రేన్లు అందుబాటులో ఉంచామన్నారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్, ఫిషరీస్, ఫైర్ తదితర అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ నిమజ్జనోత్సవం సజావుగా జరిగేలా కృషి చేస్తున్నారని అన్నారు.

# సాయి నర్సింగ్ హోమ్ ప్రైవేట్ వైద్యురాలు దుర్గారానిపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ కు వినతి పత్రం అందజేసిన**

**బొంకూరి కైలాసం, అంబాల నరేష్**

**పెద్దపల్లి / సుల్తానాబాద్ 17( ప్రజా జ్యోతి):**
పెద్దపల్లి పట్టణంలోని సాయి నర్సింగ్ హోమ్ ప్రైవేట్ వైద్యురాలు చేస్తున్న మోసాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని దళిత లేబర్ అసోసియేషన్ అధ్యక్షులు బొంకూరి కైలాసం ప్రధాన కార్యదర్శి అంబాల నరేష్ మంగళవారం జిల్లా వైద్యాధికారి ప్రమోద్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బొంకూరి కైలాసం అంబాల నరేష్ మాట్లాడుతూ సాయి నర్సింగ్ హోమ్ పేరుతో నిరుపేదల వద్ద, పేషెంట్ల వద్ద అధిక ఫీజు వసూలు చేస్తూ ఇదేంటని ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తూ వారిపై అక్రమ కేసులు నమోదు చేపిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. పేదవారికి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ సాయం చేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ కూడా అక్రమ బిల్లులు పెట్టుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తుందని ఆరోపించారు. సాయి నర్సింగ్ హోమ్ ప్రైవేట్ వైద్యురాలు దుర్గారాణి చేస్తున్న మోసాలకు తానే నిదర్శనమని 2008లో చావు బ్రతుకుల మధ్య పోరాడిన నేను 9 నెలలు హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొంది కోమాలో ఉన్న తనను డాక్టర్ బ్రతికించారని తల్లి జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మ నివ్వాలని అందుకే డాక్టర్ అంటే నాకు గౌరవం బొంకురి కైలాసం వినతి పత్రంలో పేర్కొన్నారు. లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఫిర్యాదు చేశారు. సాయి నర్సింగ్ హోమ్ ప్రైవేట్ వైద్యురాలు దుర్గారాణి చేస్తున్న



మోసాలకు తానే నిదర్శనమని 2008లో చావు బ్రతుకుల మధ్య పోరాడిన నేను 9 నెలలు హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొంది కోమాలో ఉన్న తనను డాక్టర్ బ్రతికించారని తల్లి జన్మనిస్తే డాక్టర్ పునర్జన్మ నివ్వాలని అందుకే డాక్టర్ అంటే నాకు గౌరవం బొంకురి కైలాసం వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రైవేట్ వైద్యురాలు దుర్గారాణి ఇలా నర్సింగ్ హోమ్ పేరుతో మోసాలకు పాల్పడుతూ పేదవారు అని చూడకుండా దోచుకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఇప్పటికైనా దుర్గారాణి నర్సింగ్ హోమ్ పై విచారణ జరిపి వెంటనే డాక్టర్ పట్టాను రద్దుచేసి సాయి నర్సింగ్ హోమ్ ను సీజ్ చేయాలని బొంకూరి కైలాసం అంబాల నరేష్ కండె కరుణాకర్ వినతి పత్రంలో డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

## ఆర్మూరు వంశపు జెండా...

# ఇందూరు నగరానికి అండ

**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో:** ధర్మాన్ని, సంప్రదాయాలు కొనసాగించడటమే వారసత్వ సంపద. నిజామాబాద్ లో బాలాజీ జెండాను బరువుతో కాకుండా భక్తితో మోయడమే ఆర్మూర్ వంశం యొక్క వారసత్వ సంపదగా కొనసాగిస్తున్నారు. నగరంలో జెండా పండుగను పూర్వికులు అయినట్టువంటి ఆర్మూర్ బక్కన్న, అతని అన్నదమ్ములు ఈ జెండా ఉత్సవాలు ప్రతి ఏడాది 11 రోజులు ఘనంగా జరుపుకునేవారు. ప్రస్తుతం వారి వారసులు అయినా తాము జెండా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆర్మూర్ శ్రావణ్ కుమార్ పటేల్ తెలిపారు.ఇందూరు నడి బొడ్డున జెండా బాలాజీ మందిర్ నుడి పూలాంగ్ వరకు వైభవంగా 11 రోజులు పాటు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. జెండా ప్రాముఖ్యత ఏమిటంటే ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మా పూర్వికులు కాలంలో వర్షాలు సకాలంలో పడేవి కావని దాంతో ఈ జెండా బాలాజీ దర్శించడం వల్ల వర్షాలు పడి సమృద్ధిగా పంటలు పండాలని మహా భక్తుడు తూకొంచి మహారాజ్ కాలినడకన తిరుపతి ని దర్శించారు.ఇలా 40 సార్లు దర్శించడంతో 41వ సారి కాలినడకన వెళ్లేసరికి అనేకమైన తూపాన్ వరదలు వచ్చినా సరే తూకోజి మహారాజ్ పట్టువదలక ఇంటి నుండి ఫోటోలతో స్వామి వారు వెంకటేశ్వర్లు ఫోటోతో కాలినడకతో ఇందూరు లో నడ్డిబొడ్డున జెండాగల్లి జెండా మందిరం అక్కడ నిద్రించిన సమయంలో సిర్నాపల్లి మహారాజ్ కి కలలో కనిపించి వెంకటేశ్వరా స్వామీవారు స్వప్నం లో మందిరాన్ని నిర్మించాలని చెప్పడంతో తెల్లవారుజామున సిర్నాపల్లి మహారాజ్ జెండాగల్లీ కి స్థలం వద్దకు వచ్చి స్వప్నం లో వచ్చి కళ ను తూకొజి మహారాజ్ చెప్పి నర్సాగౌడ్ ముందుకు వచ్చి ఈ స్థలం లో తూకొజి మహారాజ్ విగ్రహాన్ని



స్థాపించి ఈ యొక్క జెండా ప్రాముఖ్యతను గుడిని నిర్మించడం జరిగిందన్నారు. చక్కర, తీపి, లడ్డు చాలా విషయాలతో వెంకటేశ్వరాల స్వామి కి చాలా ఘనంగా పూజిస్తామన్నారు. ముఖ్యంగా చక్కర తీర్థంగా ఈ యొక్క బాలాజీని కొలుస్తారని,కోరిన కోరికలు అడగగానే తీర్చి పవిత్ర పుణ్యస్థలం గా అంచెలు అంచెలుగా ఎదిగి రాష్టంలోని తెలంగాణ, ఆంధ్రా,మహారాష్ట్ర, కర్ణాటక నుండి జెండా జాతర లో పాల్గొంటారన్నారు. ఇలా 100 సంవత్సరాలు పైగా చక్కరా జెండా బాలాజీ జాతర నడుస్తూ ఉందన్నారు. ఇందూరులో జరిగే జెండా పండగకు ఆర్మూర్ వంశం ఆ బాధ్యతలను భూజల మీద మోస్తూ, తరతరాలుగా హైందవ సమాజానికి అది కూడా హిందువుల ఊరు ఇందూరుకు అండగా నిలవడం మా వంశానికి చేసుకున్న పుణ్య ఫలల్లో ఇది ఒకటి అని చెప్పవచ్చున్నారు.

# గల్ఫ్ కార్మికుల కోసం సీఎం సంచలన నిర్ణయం

**గల్ఫ్ లో ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షలు ఎక్స్ గ్రేషియా**

**ప్రవాసి ప్రజావాణి"కౌంటర్ ఏర్పాటు**

**సిఎంకు ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్**

**ప్రజా జ్యోతి నిజామాబాద్ ప్రతినిధి**



ప్రమాదవశత్తు గల్ఫ్ లో మరణించిన గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేక ఎక్స్ గ్రేషియా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కూరి నవీన్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. గతంలో గల్ఫ్ కార్మికులు ముఖ్యమంత్రులను కలిసి ఎన్నారై పాలసీ కావాలి తమ సమస్యలను పరిష్కరించాలని పదేపదే కోరిన పట్టించుకున్న పాపాన పోలేదు. ఎన్నికలలో హామీలు ఇవ్వడం తప్ప ఎలాంటి హామీలు కానీ అభివృద్ధి కానీ చేసిన పాపాన పోలేదన్నారు. ఈ అంశాన్ని పలుమార్లు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇన్నేళ్లుగా పాలించిన వివిధ పార్టీల ముఖ్యమంత్రులు ఇప్పటివరకు గల్ఫ్ కార్మికుల కొరకు పట్టించుకున్న పాపాన పోలేదు గల్ఫ్ కార్మికుల గోస తగిలి నేడు చిప్ప చేతికి వచ్చిందాన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీల అమలను సీఎం రేవంత్ రెడ్డి సమర్థవంతంగా ఇచ్చిన హామీల మేరకు నెరవేరుస్తూ ప్రజల కలలను నిజం చేస్తూ ప్రజలలో ఆనందం చూస్తూ మరోపక్క గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేకంగా చొరవ తీసుకొని గల్ఫ్ లో ప్రమాదవశాత్తు మరణించినట్లయితే 5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వనున్నట్లు ప్రకటించడం పట్ల గల్ఫ్ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు అభివృద్ధిని ఆస్వాదించాలి తప్ప దురుద్దేశంతో ప్రభుత్వం పైన తప్పుడు ఆరోపణలు చేసినట్లయితే తగిన బుద్ధి చెబుతామన్నారు.
ఈ కార్యక్రమంలో డిసిసి డెలిగేట్ సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ రెడ్డి, ఎల్ఐసి గంగాధర్, లారి గంగారెడ్డి, ధన్ల రాజన్న, రాజేందర్ రెడ్డి, వీరేందర్, షరీఫ్, రధన్ తదితరులు పాల్గొన్నారు.

**5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వడం ఆనందకరం.. గల్ఫ్ కార్మికులు ..**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల గోసలను, స్థితిగతులను చూసి చలించి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించడం పట్ల చాలా ఆనందంగా ఉందని గల్ఫ్ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## గల్ఫ్ కార్మికులు దురదృష్టవశాత్తు

# ప్రాణాలు కోల్పోడం దురదృష్టకరం

**ప్రజా జ్యోతి : జగిత్యాల , సెప్టెంబర్ 17**
గల్ఫ్ కార్మికులు బయటి దేశంలో దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల పరిహారాన్ని అందించాలనీ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరా భవన్లో మంగళవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తో కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా జ్యోతి జగిత్యాల అర్బన్ సెప్టెంబర్ 17 గల్ఫ్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు పార్టీ మేనిఫెస్టో రూపకల్పన చేసే సమయంలో సూచన చేయడం జరిగిందని, ఎన్నికల సమయంలో గల్ఫ్ కార్మికుల సమస్యలపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మేము కూలంకుషంగా చర్చించడం జరిగిందనీ, కేవలం ఎన్నికల కోసమే కాకుండా ప్రభుత్వం గల్ఫ్ కర్మికుల అంశం పైన కట్టుబడి ఉండే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ పక్షాన ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని,రేషన్ కార్డుల జారీ విషయంలో కూడా జిల్లా తరఫున ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారు సంబంధిత శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డి గారికి సూచనలు ఇవ్వడం జరిగిందని, పారదర్శకంగా రేషన్ కార్డుల జారిని చేపడుతామని ఈ సంధర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



